


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**
Accredited by NAAC With 'A' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్: 0891-2844000

July 23 - 29, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 76 | పేజీలు : 6


సాంకేతిక ప్రగతిలో ఆవిష్కరణలది ప్రత్యేకమైన పాత్ర. విద్యా, వైద్యం, నిర్మాణం, వినోదం, పౌరసేవలు ఇలా రంగమేదైనా ప్రస్తుతం సరికొత్త ఆవిష్కరణల ద్వారా జరుగుతున్న ప్రగతి ఊహాలకందనిది. మనిషి రోజు వారి అవసరాలు తీర్చడంలోను, విశ్వవ్యాప్తంగా అందుబాటులోకొస్తున్న సౌకర్యాలు అరచేత నిలపడంలోను ఆయా ఆవిష్కరణలు నిత్యం కొత్తఒరవడిని సృష్టిస్తున్నాయి. అయితే నేడు ప్రపంచవ్యాప్తంగా వెలుగుచూస్తున్న ఆవిష్కరణల్లో సింహభాగం యువత ఆలోచనల్లోంచి పుట్టినవే. అన్నింటా వినూత్న ఆలోచనలకు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువుగా నిలుస్తున్నది వారే. అంతేకాదు వారి మదిలో మెదిలే ఆలోచనలను, ఆసక్తిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తామని కూడా వారు రుజువు చేస్తున్నారు. దీన్ని అందిపుచ్చుకున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం గత కొన్నేళ్లుగా ఆవిష్కరణల దిశగా విద్యార్థుల ప్రోత్సహిస్తోంది. ఈ గురుతర బాధ్యతను టిక్యాబ్స్- ఈ సంస్థకు అప్పగించింది. దీంతో ఆ సంస్థ వర్సిటీ యువత వినూత్న ఆలోచనలకు, ఆవిష్కరణలకు కార్యరూపమిస్తోంది. వినూత్న ఆవిష్కరణల దిశగా నిత్యం విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. దీంతో గతకొంతకాలంగా ఈ సెంటర్ ద్వారా విద్యార్థులు అద్భుత ఆవిష్కరణలకు నాంది పలికారు. ఆయా ఆవిష్కరణలకు పెంటెంట్లను సైతం చేజిక్కించుకుంటూ అంర్జాతీయంగా ఏయూ సత్తా చాటుతున్నాయి.



## విద్యార్థుల వినూత్న ఆలోచనలకు..

# టిక్యాబ్స్-ఈ అద్భుత ఆవిష్కరణలు

- విద్యార్థుల ఆలోచనలకు కార్యరూపమిస్తున్న టిక్యాబ్స్ - ఈ
- పేటెంట్స్ సాధిస్తున్న ఏయూ విద్యార్థుల ఆవిష్కరణలు
- వర్సిటీలో వీసీ టీక్యాబ్స్ ఏర్పాటు నిర్ణయంతో అద్భుత ఫలితాలు
- త్వరలో విద్యార్థుల మరిన్ని ప్రాజెక్టులకు పేటెంట్స్...
- టిక్యాబ్స్-ఈ వ్యవస్థాపకుడు డాక్టర్ రవికిరణ్, ఎస్ యేడిది

TCABS-E

వివరాలు 2,3లో

## రేడియో ఐసోటోప్స్‌పై

# సెప్టెంబర్‌లో జాతీయ సదస్సు

- ఏయూ న్యూక్లియర్ ఫిజిక్స్, నార్రీ ఆధ్వర్యంలో నిర్వహణ
- సెప్టెంబర్ 28, 29 తేదీల్లో నిర్వహణకు ఏర్పాట్లు
- వివరాలు వెల్లడించిన రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం 'రీసెంట్ ట్రెండ్స్ ఆన్ అప్లికేషన్స్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్, రేడియోషన్ టెక్నాలజీస్' అంశంపై జాతీయ సదస్సు నిర్వహించనుంది. ఏయూ న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగం, నేషనల్ అసోసియేషన్ ఫర్ అప్లికేషన్స్ ఆఫ్ రేడియోఐసోటోప్స్ అండ్ రేడియేషన్ ఇండస్ట్రీ (నార్రీ) సంయుక్తంగా సెప్టెంబర్ 28, 29 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనున్నాయి. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ ఏయూ సెనెట్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఇటీవల ఈ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో న్యూక్లియర్ సైన్స్‌ను తొలిసారి కోర్సుగా ప్రవేశపెట్టిన ఘనత ఆంధ్రవిశ్వవిద్యాలయానికే దక్కుతుందన్నారు. స్వామి జ్ఞానానంద న్యూక్లియర్ సైన్స్ సైతం విశిష్టను తెలుసుకొని ఆ సాంకేతికత విద్యార్థుల ద్వారా అభివృద్ధి చెందే దిశగా కృషి చేశారన్నారు. రేడియో ఐసోటోప్స్-రేడియేషన్ టెక్నాలజీ ద్వారా ప్రస్తుతం పారిశ్రామిక అభివృద్ధికి మంచి ప్రోత్సాహం లభిస్తోందన్నారు. ఈ రంగంపై పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పిస్తూ.. మరిన్ని పరిశ్రమల స్థాపన జరిపే దిశగా సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడిం చారు. నార్రీ జనరల్ సెక్రటరీ పి.జె చాంది మాట్లా డుతూ రేడియో ఐసోటోప్స్ రంగంలో జరుగుతున్న పరిశోధనలు, ఉత్పత్తి చేసే విధానం, వినియోగం, భద్రత తదితర అంశాలపై నిపుణుల ప్రసంగాలు, చర్చలు ఈ సదస్సులో ఉంటాయన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఎ.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా ఈ అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు వెల్లడిం చారు. అణుభౌతిక శాస్త్ర విభాగాధిపతి ఆచార్య లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆ హబ్ వేదికగా ఆంధ్ర టెక్ లీగ్

- ఏయూ ఆ హబ్, టెక్ టీమ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహణ
- పోస్టర్‌ను ఆవిష్కరించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్, జూలై :** సాంకేతిక రంగంలో యువతను ప్రోత్సహించే విధంగా ఆంధ్రటెక్‌లీగ్ నిర్వహిస్తున్నట్లు లీగ్ నిర్వాహకులు, టెక్ టీం సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదగా ఆయన కార్యాలయంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సాంకేతిక, వినూత్న ఆలోచనలు దిశగా యువతను ప్రోత్సహించేందుకు ఎలాంటి కార్యక్రమాలు ఎన్నో అవసం మన్నారు. సాధ్యమైనంత ఎక్కువమంది విద్యార్థులను ఈ లీగ్‌లో భాగస్వాములను చేయాలని సూచించారు. అనంతరం టెక్ టీం సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ డిజైన్ థింకింగ్, 3డీ ప్రింటింగ్, కోడింగ్, రోబోటిక్స్, డ్రోన్స్, హ్యూమనాయిడ్ రోబోట్ అంశాల్లో ఈ టెక్ లీగ్ పోటీలు జరుగుతాయన్నారు. స్కూల్ నుంచి ఇంజినీరింగ్ వరకు విద్యార్థులను ఇందులో భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ దశలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ పోటీల లీగ్ దశలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించే తుది పోటీలకు ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ఆ హబ్ వేదికగా నిలుస్తుందన్నారు. ఈ తుది పోటీలు ఆక్టోబర్ 1న జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్ టీం సొల్యూషన్స్ నిర్వాహకుడు ఎన్.వెంకట రెడ్డి, ఆహబ్ సిఈఓ రవి ఈశ్వరప్పు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వినూత్న ఆలోచనలకు...
# టిక్యాబ్స్-ఈ అద్భుత ఆవిష్కరణలు



## 500 మందికి శిక్షణ



శాస్త్ర విజ్ఞానంపై అవగాహనతో పాటు వినూత్న ఆలోచనలతో వెళ్లిన విద్యార్థులకు ద సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ అప్లైయిడ్ బయోలాజికల్ సైన్సస అండ ఆంట్రప్రెన్యూర్‌షిప్ టీక్యాబ్స్ - ఈ) ద్వారా అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నారు. శాస్త్రవిజ్ఞానంతో కూడిన పరిశోధనాత్మక ఆసక్తి లేదా వినూత్న ఆలోచనతో ఏ విద్యార్థి అయిన టిక్యాబ్స్-ఈ పరిశోధనల్లో భాగస్వామి కావచ్చు. విద్యార్థి ఆసక్తికి అనుగుణంగా ఎలాంటి పరిశోధనపై దృష్టిసారిస్తే బాగుంటుందనే అంశంపై అక్కడి వారు గైడ్ చేయడం జరుగుతుంది. దీంతో పాటు వినూత్న ఆలోచనతో కొత్త ఆవిష్కరణ చెయ్యాలనే ఆసక్తితో అక్కడికి వెళ్లిన విద్యార్థికి అవసరమైన గైడెన్స్ ఇవ్వడంతో పాటు ఆ ఆవిష్కరణ కార్యరూపం దాల్చడానికి, పేటెంట్ నమోదుకు అవసరమైన శాస్త్ర సాంకేతిక సహకారాన్ని టిక్యాబ్స్-ఈ అందిస్తోంది. దీంతో పాటు పరిశోధనాత్మక విజ్ఞానంపై నాలెడ్జి పెంచుకోవాలని ఆకాంక్షించే విద్యార్థులకు శిక్షణ సైతం అందిస్తున్నారు. ఇప్పటి వరకు టిక్యాబ్స్-ఈ 500 మంది వరకు విద్యార్థులకు శిక్షణ అందించింది. 15 వరకు పేటెంట్స్ నమోదు చేసింది. ఇక్కడ జరిగిన ఆవిష్కరణలకు త్వరలో మరిన్ని పేటెంట్స్ లభించనున్నాయి.

## స్వదేశీ విద్యార్థులకు విజ్ఞానం అందించే లక్ష్యంతో..



పరిశోధనాత్మక విజ్ఞానంలో పాశ్చాత్య దేశాలు ప్రగతిపథంలో దూసుకుపోతున్నాయి. అమెరికాలో ఇంటర్మీడియట్ నుంచే విద్యార్థులు ఆవిష్కరణలు దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో విదేశాల్లో సైంటిస్ట్‌గా స్థిరపట్టిన నేను స్వదేశీ విద్యార్థులల్లో పరిశోధనాత్మక విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఆవిష్కరణలు దిశగా నడిపించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాను. నేను 1998లో ఎమ్మెస్సీ బయోకెమిస్ట్రీ పూర్తిచేయడం జరిగింది. అనంతరం డిట్రోయిట్ స్టేట్ యూనివర్సిటీలో ఎంఎస్ మాలిక్యులర్ బయోటెక్నాలజీ చేశాను. ఈ దశలో జెనిటిక్ ఇంజినీరింగ్‌పై ప్రావీణ్యం సాధించడం జరిగింది. అనంతరం బయోకెమిస్ట్రీ విభాగం నుంచి (బయోకెమిస్ట్రీ, మాలిక్యులర్ బయోలజీ)లో 2009లో పీహెచ్‌డీ సైతం పూర్తిచేశాను. తరువాత ఫెడరల్ గవర్నమెంట్ ల్యాబ్ (వాషింగ్‌టన్ డీసీ)లో రీసర్చ్ సైంటిస్ట్‌గా ఉద్యోగ అవకాశం లభించింది. దీంతో 2009 నుంచి 2015 వరకు అక్కడ ఆనేక ఆవిష్కరణలకు నాంది పలికడం జరిగింది. అనంతరం కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ టోరంటోలో రీసెర్చ్ సైంటిస్ట్‌గా ఒక ఏడాది పనిచేయడం జరిగింది. అక్కడ ఏల్జిమర్స్ (మతిమరపు) వ్యాదిపై సమగ్ర పరిశోధనలు చేశాం. ఆవిష్కరణలు విషయంలో అక్కడ విద్యావ్యవస్థలు, విద్యార్థులు అత్యంత అడ్వాన్స్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో శాస్త్రవిజ్ఞానం, ఆవిష్కణల దిశగా మన విద్యార్థులను సైతం ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ఇండియాకి తిరిగిరావడం జరిగింది. దీంతో 2018లో బెంగుళూరులోని ఇన్‌స్టెమ్ (గవర్నమెంట్ డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ)లో సైంటిస్ట్ (ఎఫ్)గా సేవలందించాను. అనంతరం పూర్తిస్థాయిలో విద్యార్థుల ద్వారా ఆవిష్కరణలకు నాంది పలకాలనే లక్ష్యంతో 2019లో ద సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ అప్లైయిడ్ బయోలాజికల్ సైన్స్‌స్ అండ్ ఇంటర్‌ప్యునర్‌షిప్ (టిక్యాబ్స్-ఈ) ప్రారంభించడం జరిగింది. 2020 నుంచి విశాఖలో టిక్యాబ్స్- ఈ కార్యకలాపాలు ప్రారంభించాం. అయితే ఓ సందర్భంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉన్నతాధికారులతో సమావేశం కాగా వర్సిటీ విద్యార్థులను సైతం ఉత్తమ ఆవిష్కరణలు దిశగా ముందుకు నడిపించేందుకు అవసరమైన శిక్షణ అందించాలని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కోరడం జరిగింది. వీసీ గారి ప్రతిపాదనతో ఏయూ జువాలజీ విభాగంలో టిక్యాబ్స్- ఈ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. పాశ్చాత్య దేశాల స్థాయిలో వర్సిటీ విద్యార్థులను ఆవిష్కణలు దిశగా నడిపించేందుకు శిక్షణతో పాటు అవసరమై తోడ్పాటు అందిస్తున్నాం. వర్సిటీ విద్యార్థుల వినూత్న ఆలోచనలకు ఆవిష్కరణలకు కార్యరూపమిస్తున్నాం.

- డాక్టర్ రవికిరణ్ ఎస్ యేడిది

## అల్సర్ కారక బ్యాక్టీరియాకు చెక్...



టీకాబ్స్ ఈ ద్వారా పరిశోధనలు చేస్తున్న మధుమిత అగున్న అల్సర్, గ్యాస్ట్రిక్ కారక బాక్టీరియాలకు తన ఆవిష్కరణలతో చెక్ పెట్టింది. మనుషుల్లో అల్సర్, గ్యాస్ట్రిక్‌కు కారణమవుతున్న హీలికోబాక్టర్ పైలోరి బాక్టిరియాను అంతమొందించే ఏంటీబయోటిక్ మధుమిత ఆవిష్కరించింది. ఇప్పటి వరకు ఈ బాక్టీరియాను నియంత్రించే ఔషదాలు ప్రపంచంలో ఎక్కడ కనుగొనబడలేదు. దీంతో మధుమిత చేసిన ఆవిష్కరణలకు మంచి గుర్తింపు వచ్చింది. హీలికోబాక్టర్ పైలోరి బాక్టిరియాను నివారించే ఎంఏ01027 ఔషదాన్ని తన రూపొందించింది. కంప్యూటర్ మాలిక్యులర్ ద్వారా కాంపౌండ్స్ తయారు చేసి ఆ బ్యాక్టీరియాపై ప్రయోగించింది. నగరంలోని కేజీహెచ్‌లో చేరిన వ్యాధిగ్రస్తుల నుంచి అల్సర్ కారక బ్యాక్టీరియా సాంపిల్స్ సేకరించిన మధుమిత దాన్ని రెండు స్లైడ్‌పై తీసుకుంది. అనంతరం బెంజీన్ ట్రైకార్బాక్సిలిక్ యాసిడ్, ఫోర్ పిలోలిడిన్, పైపరేడియన్ మిశ్రమాలతో కూడిన యాంటిడోస్‌ను ఒక స్లైడ్‌కి అప్లై చేసింది. దీంతో ఆస్లైడ్‌లో విస్తరించిన ఉన్న అల్సర్, గాస్ట్రిక్ కారక హెలికోబాక్టిర్ పైలోరిని ఆ ఏంటిబయోటిక్ పూర్తిగా నాశనం చేసింది. తద్వారా మధుమిత పరిశోధనలకు అల్సర్, గ్యాస్ట్రిక్ కారక బాక్టీరియా నివారణకు మార్గం లభించింది. ఈ పరిశోధనకు గాను మధుమితకు పేటెంట్ సైతం అందుకుంది.





## స్టెమ్‌సెల్స్ సేకరణకు వినూత్న ఆలోచన..



ప్రస్తుతం ప్రపంచంలో స్టెమ్‌సెల్స్‌కు ఉన్న ప్రాధాన్యం వెలకట్టలేనిది. దీని ద్వారా భవిష్యత్‌లో వచ్చే ఎలాంటి ఆనారోగ్య సమస్యనైనా సునాయాసంగా పరిష్కరించేందుకు అవకాశం ఉందని వైజ్ఞానికంగా నిరూపితమైంది. దీంతో పిల్లల స్టెమ్‌సెల్స్‌ను భద్రపరిచేందుకు అనేక మంది తల్లిదండ్రులు ప్రస్తుతం ఆసక్తి చూపుతున్నారు. వీటి భద్రత కోసం ప్రైవేటు సంస్థలకు కోట్ల రూపాయాలు చెల్లిస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో ఈ విధానం పెద్ద ఎత్తున అమలు జరుగుతుకాన్నగా మనదేశంలోనూ కొంతమంది తల్లిదండ్రులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నారు. అయితే స్టెమ్‌సెల్స్‌ను సేకరించడంలో ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా రెండు పద్దతులలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. గర్భస్థ శిశువు పుట్టిన తరువాత బొడ్డు తాడు నుంచి, మనిషి బోన్ మారో నుంచి మాత్రమే ఈ స్టెమ్‌సెల్స్‌ను సేకరిస్తున్నారు. బొడ్డు నుంచి సేకరించి స్టెమ్‌సెల్స్ బిడ్డ పుట్టినప్పుడు మాత్రమే సాధ్యమవుతుండగా బోన్‌మారో ద్వారా స్టెమ్‌సెల్స్ సేకరణ చాలా ఖర్చుతో కూడుకున్న పని. అయితే ఏయూ విద్యార్థిని శాంతి నిస్సీ అడ్డాల వీటికి ప్రత్యామ్నయాన్ని కనుగొన్నారు. మహిళల్లో ఋతుశ్రావం సమయంలో విడుదలయ్యే రక్తవ్యర్థాల నుంచి స్టెమ్‌సెల్స్ అభివృద్ధి చేసే విధానాన్ని ఆమె ఆవిష్కరించారు. ఆయా రక్తవ్యర్థాలను ఒక కప్పులోకి సేకరించి వాటి నుంచి స్టెమ్‌సెల్స్ సేకరించవచ్చని తన పరిశోధనల ద్వారా నిస్సీ నిరూపించింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా స్టెమ్‌సెల్స్ సేకరించే 3వ, సులవైన పద్దతిని ఆవిష్కరించింది. టిక్యాబ్స్-ఈ ఇప్పటికే నిస్సీ వినూత్న ప్రయోగంపై పేటెంట్‌కు దరఖాస్తు చేయగా అది త్వరలోనే సాకారం కానుంది..









# కోవిడ్ వ్యాక్సిన్‌కు ప్రత్యామ్నయంగా పెరుగు వ్యాక్సిన్..



పెరుగులో ఉండే లాక్టోబాసిల్లస్ బేక్టీరియాను జెనిటిక్ ఇంజినీరింగ్ ద్వారా కోవిడ్ వ్యాక్సిన్ కు ప్రత్యమ్నాయంగా పెరుగు వ్యాక్సిన్ ని ఆవిష్కరించింది టీకాబ్స్- ఈ కి చెందిన మాధురి విస్సా ప్రగడ. కరోనా వైరస్ స్పైక్ ప్రోటీన్ భాగం ఉత్పత్తి చేసే జన్యువును జెనిటిక్ ఇంజినీరింగ్ ద్వారా, లాక్టోబాసిల్లస్ లో ప్రవేశింపజేసి ఆ లాక్టోబాసిల్లస్ స్పైక్ ప్రోటీన్ భాగాన్ని ఉత్పత్తి చేసేలా తయారు చేశారు. ఈ జెనెటిక్ ఇంజినీరింగ్ ద్వారా మార్పు చెందిన లాక్టోబాసిల్లస్ ను ఉపయోగించి, పెరుగు తోడుపెట్టి దానిని పెరుగు వ్యాక్సిన్ గా తయారుచేశారు. దీనికి 'యోవాక్'గా నామకరణం చేశారు. మనుషులు ఈ యోవాక్ ను తినడం ద్వారా ఈ లాక్టోబాసిల్లస్ మనుషుల శరీరం లో స్పైక్ ప్రోటీన్ భాగాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈస్పైక్ ప్రోటీన్ కు వ్యతిరేకంగా, మనుషులు రోగనిరోధక వ్యవస్థ ఏంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. ఈ విధంగా యోవాక్ - పెరుగు వ్యాక్సిన్‌గా కోవిడ్‌ను నివారించేందు కు పనిచేస్తుంది. కేవలం పెరుగు తోనే కాకుండా అనేక రకమైన ఆహార పదార్థాల తయారు





చేయవచ్చని ఆమె వివరించారు. దీనిపై పేటెంట్ సైతం నమోదుచేశారు. త్వరలోనే మాధురి తయారు చేసిన పెరుగు వ్యాక్సిన్ -"యోవాక్ మనుషులపై ప్రయోగించి, దాని పనితనాన్ని ప్రయోగాత్మకంగా వివరించనున్నారు.






# రక్తప్రసరణలో సమస్యను గుర్తించే ఆర్ట్‌ఎస్పీ

ప్రస్తుతం షుగర్, బీపీతో పాటు సమాజంలో ఎక్కువమంది ఎదుర్కొంటున్న ఆనారోగ్య సమస్య గుండె పోటు. గుండె ద్వారా శరీరభాగాలకు జరిగే రక్త ప్రసరణకు ఆటంకం కలగడం ద్వారా ఈ సమస్య తలెత్తుతోంది. గుండె రక్తనాళాల ద్వారా శరీరమంతటా రక్తకణాలను పంపింగ్ చేస్తుందనే విషయం తెలిసిందే. గుండెకు సమీపంలో కొన్నిసార్లు రక్తనాళాలు ముసుకుపోవడంతో శరీరభాగాలకు రక్త ప్రసరణ ఆగిపోతుంది. దీంతో మనిషి గుండెపోటుకు గురవుతాడు. అనంతరం వైద్యులు స్టంట్లు వేయడం ద్వారా ఈ రక్తప్రసరణను పునరుద్ధరిస్తున్నారు. ఈ సమస్యకు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న వైద్యవిధానం ఇదే. అయితే ఏయూ విద్యార్థులైన హేమసాయి పల్లా, మణికంఠలు ఈ సమస్యకు పరిష్కారం చూపించే కొత్త ఆవిష్కరణ చేశారు. ఈ సమస్యను ముందస్తుగా గుర్తించేందుకు ఆర్ట్‌ఎస్పీ పరిక్ష విధానాన్ని కనిపెట్టారు. ఈ విధానం ద్వారా ఆర్ట్‌ఎస్పీ కిట్‌తో రోటిన్‌గా వ్యక్తుల నుంచి సేకరించిన బ్లడ్ శాంపిల్స్‌ను పరీక్షిస్తారు. సేకరించిన ఈ రక్తనమూనాల్లో ఒకరకమైన ప్రోటీన్ 80 నుంచి 90 శాతం ఉంటే అతని శరీరంలో రక్తనాళాల బ్లాక్ ఫార్మింగ్ త్వరలో జరుగనుందని నిర్ధారిస్తారు. టిక్యాబ్స్-ఈ ద్వారా ఆ విద్యార్థులు చేసిన ఈ పరిశోధనాత్మక ఆవిష్కరణకు ఆర్ట్‌ఎస్పీగా నామకరణం చేశారు. ఇప్పటికే ఈ ఆవిష్కరణపై పేటెంట్‌కు నమోదు చేయగా త్వరలోనే అది సాకారం కానుంది.






# ఏయూతో లైఫ్ ఫెర్టిలిటీ అవగాహన ఒప్పందం

## సర్టిఫికేట్, పీజీ డిప్లమో, పీజీ కోర్సుల నిర్వహణ
## సంయుక్తంగా క్లినికల్ ఎంబ్రియాలజీ కోర్సుల నిర్వహణ




**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో నగరానికి చెందిన లైఫ్ ఫెర్టిలిటీ సెంటర్ అవగాహన ఒప్పందం చేసుకుంది. శుక్రవారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒప్పంద పత్రాలపై ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, లైఫ్ ఫెర్టిలిటి కేంద్రం నిర్వాహకులు డాక్టర్ కె.మురళీకృష్ణలు సంతకాలు చేసారు. అనంతరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా సర్టిఫికేట్, డిప్లమా, పీజీ కోర్సులను క్లినికల్ ఎంబ్రియాలజీలో నిర్వహిస్తారు. అత్యంత ఉపాధి అవకాశాలు కలిగిన ఈ కోర్సులను నిర్వహించే దిశగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వందశాతం అప్రంటిస్‌షిప్ అనుసంధానం కలిగిన కోర్సుగా దీనిని రూపొందించాలని సూచించారు. ఇటువంటి కోర్సుల వలన ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈ రంగంలో నిపుణుల కొరత ఉందని, కోర్సులు పూర్తిచేసిన వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. లైఫ్ ఫెర్టిలిటీ కేంద్రం నిర్వాహకులు డాక్టర్ కె.మురళీ కృష్ణ మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా తాము ఈ రంగంలో పనిచేస్తున్నామన్నారు. ఫెర్టిలిటీ కేంద్రాలలో, విదేశాలలో ఎంబ్రియాలజిస్టులుగా వీరికి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఫార్మశీ విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ రీసెర్చ్ ఆఫీసర్‌కి అంతర్జాతీయ ఫెలోషిప్

## అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపిఐఐటి-ఐపిఆర్ చైర్‌లో రీసెర్చ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ అనింధ్య రాయ్ చౌధరి ప్రతిష్టాత్మక వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్(డబ్ల్యుఐపీఓ) ఫెలోషిప్‌కి ఎంపికయ్యారు. యునైటెడ్ నేషన్స్‌కి చెందిన గ్లోబల్ ఫోరంగా డబ్ల్యుఐపీఓ నిలుస్తుంది. ఐపి సేవలు, పాలసీ, సమాచారం, సహకారం తదితర అంశాలలో ఈ సంస్థ పనిచేస్తుంది. సౌత్ ఆఫ్రికాకు చెందిన నేషనల్ ఐపి మేనేజ్‌మెంట్ ఆఫీస్ నిర్వహించే ప్రత్యేకమైన ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో ఈ రీసెర్చ్ ఫెలో సాధించిన డాక్టర్ అనింధ్య రాయ్ చౌధరి పాల్గొంటారు. జూలై 31 నుంచి ఆగష్టు 4వ తేదీ వరకు డర్బన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా 19 మంది మేధో హక్కుల నిపుణులు భాగ్యసాములు అవుతున్నారు. ఈ సందర్భంగా అనింధ్యరాయ్ ఛౌదరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రత్యేక ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో పాల్గొనడం ఎంతో ప్రతిష్టాత్మకమన్నారు. ఈ కార్యక్రమాంలో అనింధ్యరాయ్ చౌధరిని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డిపిఐఐటి చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ రంగ ఉద్యోగులకు ఏయూ డిగ్రీలు

**29 రాష్ట్రాల రక్షణశాఖల అధికారులతో ఏయూ రిజిస్ట్రార్, సమావేశం**

**ఏయూ సహకారం పట్ల హర్షం వ్యక్తం చేసిన సైనికాధికారులు**



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో 29 రాష్ట్రాలకు చెందిన రాజ్ సైనిక్ బోర్డ్, నేవీ, ఎయిర్‌ఫోర్స్ అధికారులు వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీరు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌తో వివిధ అంశాలపై చర్చించారు. దేశ రక్షణ దళాలలో సేవలందించిన వారి విద్యార్హతలు, వృత్తి నైపుణ్యాలను పరిగణలోనికి తీసుకుని వారికి ఇంజనీరింగ్, ఆర్ట్స్, సైన్స్ కోర్సులలో డిగ్రీలు మంజూరు చేసే అంశంపై చర్చించారు. గతంలో చేసుకున్న అవగాహన ఒప్పందలో భాగంగా సైనికోద్యోగులకు డిగ్రీలు అందించాలని కోరారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ విధానాన్ని సిద్ధం చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. సైనికోద్యోగలకు ఉన్నత విద్యను అందుకోవడానికి ఉపయుక్తంగా ఏయూ అందిస్తున్న సహకారం పట్ల సైనికాధికారులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం ఇదేవిధమైన సహకారాన్ని అందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ డీన్ ఆచార్య కె.నిరంజన్, పరీక్షల విభాగం డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య భాస్కర రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, కంప్యూటర్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి సేవ చేయడమే నిజమైన మానవత

**ఏయూ న్యూస్, జూలై :** సమాజానానికి నిరంతరం సేవ చేయడం మానవత సంస్థ లక్ష్యమని ఏయూ రిజిస్టార్, మానవత సంస్థ ఏయూ శాఖ చైర్మన్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన మానవత సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ సమాజ హితమే మానవతతత్వ మన్నారు. సమాజంలో శాంతిని నెలకొల్పే దిశగా సంస్థ సభ్యులు కృషి చేయాలని సూచించారు. పర్యా వరణ చైతన్యం పెంపొందించడం, విద్యార్థుల్లో నైతిక విలవులు పెంపు, అనాథలకు చేయూత, మనోధైర్యం నింపడం, యువతకు కెరీర్ కౌన్సెలింగ్ ఎస్. కార్యక్రమాల నిర్వహణ చేపట్టాలన్నారు. రానున్న ఏడాది కాలంలో సమాజహిత కార్యక్రమాలను విరివిగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏయూ సభ్యులనుద్దేశించి మాట్లాడుతున్న చైర్మన్ కృష్ణమోహన్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.ఏ.డి పాల్, కో చైర్మన్ ఆచార్య కె. సీతామాణిక్యం, కన్వీనర్ డాక్టర్ కె. రాజ మాణిక్యం, కార్యదర్శి డాక్టర్ జి.రవి కుమార్, సం యుక్త కార్యదర్శి నరేష్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ రామకృష్ణ, పూర్వ చైర్మన్ ఆచార్య ఆర్.సుదర్శన రావు. పూర్వ అధ్యక్షులు ఆచార్య పరమేశ్వర రావు, ఆచార్య త్రినాధ్, డాక్టర్ సులేమాన్, డాక్టర్ ఎస్.హ రనాథ్, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల్లో పర్యావరణం పట్ల అవగాహన పెంచాలి

**ఏయూ న్యూస్, జూలై :** విద్యార్థుల్లో పర్యావరణం పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. ఇటివల్ల తన కార్యాలయంలో వరల్డ్ నేచర్ కన్జర్వేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉపాధ్యాయులుగా మారే బిఈడి, ఎంఈడి విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ, చైతన్యం, అవగాహన విస్తృతంగా కల్పించాలని సూచించారు. తద్వారా వీరు రానున్న తరాలకు మార్గ నిర్దేశం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సిటి. ఈ కమిటీ సభ్యులు ఆచార్య జీ రమేష్, అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిమ్మ వెంకట్రావు, ఏయూ విద్యా విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు, డాక్టర్ నాగరాజా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఏయూని సందర్శించిన స్వామి వివేకానంద కుటుంబీకులు

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని స్వామి వివేకానంద కుటుంబ సభ్యులు సందర్శించారు. స్వామి వివేకానంద పినతండ్రి ముని మనవరాలు సంధ్య విశ్వాస్ ఏయూకి విచ్చేశారు. తన కుమార్తె మదున్ని విశ్వాస్ ఏయూ దూరవిద్యా కేంద్రం నుంచి పీజీ డిప్లమో ఇన్ మేనేజ్మెంట్ కోర్సును చేస్తున్నారు. ప్రస్తుతం ఆమెకు పరీక్షలు జరుగుతుండడంతో తన ఇద్దరు కుమార్తెలతో ఆమె విశాఖకు వచ్చారు. ఈరోజు పరీక్షలు ముగించుకుని వారు జంపెడ్ పూర్ కి ప్రయాణమయ్యారు. సంధ్యా బిశ్వాస్ ఇద్దరు కుమార్తెలు మధునిం బిశ్వాస్, శ్యామ శ్రీత్ బిశ్వాస్ లు ఏయూ దూర విద్య కేంద్రం నుంచి డిగ్రీలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా సంధ్యా బిశ్వాస్‌ను ఏయూ దూర విద్యా కేంద్రం సంచాలకులు ఆచార్య కె.విశ్వశ్వరరావు సత్కరించారు.



# ఈ వారం డాక్టరేట్లు

## ఏయూ కామర్స్ విభాగంలో అర్చనకు డాక్టరేట్



**ఏయూన్యూస్, జూలై :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, కామర్స్ మేనేజ్ మెంట్ లో పరిశోధన చేసిన డి. అర్చనకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఆ విభాగం ఆచార్యులు డాక్టర్ పి. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో విజయ వంతంగా పరిశోధన చేసారు. ఈసంధర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఆయన చాంబర్‌లో అర్చనకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. కామర్స్ మేనేజ్ మెంట్ ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు, అర్చనను అభినందించారు.

## ఏయూ రసాయన శాస్త్ర విభాగంలో అపర్ణకు డాక్టరేట్



**ఏయూన్యూస్, జూలై :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్సె అండ్ టెక్నాలజీ, రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధన చేసిన ఆళ్ల దివ్వ నాగ అపర్ణకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఆ విభాగం ఆచార్యులు ఆచార్యులు డాక్టర్ కె.బసవయ్య పర్యవేక్షణలో విజయ వంతంగా అపర్ణ పరిశోధన చేసారు. ఈసంధర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఆయన చాంబర్‌లో అపర్ణకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. రసాయనశాస్త్ర విభాగం ఆచార్యులు,విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు, అర్చనను అభినందించారు.

## వెంకయ్య అప్పలస్వామికి ఏయూ డాక్టరేట్



**ఏయూన్యూస్, జూలై :** ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి బూర్లె వెంకయ్య అప్పలస్వామికి ఏయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. వీసీ ఆచార్య పివిడి ప్రసాదరెడ్డి నుంచి ఆయన డాక్టరేట్ ఉత్తర్వులు స్వీకరించారు. శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ బాత, ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి సంయుక్త పర్యవేక్షణలో డీప్ లెర్నింగ్ విధానాలను ఉపయోగించి డయాబెటిక్ రెటినోపతిపై చేసిన పరిశోధనకు డాక్టర్ లభించింది.ఆచార్యులు, అర్చనను అభినందించారు.

## రసాయన శాస్త్రంలో మంగమ్మకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలోని రసాయన శాస్త్ర పరిశోధక విద్యార్థిని జనపరెడ్డి ఎల్ మంగమ్మకు డాక్టరేట్ లభించింది. భాగం ద్వారా చేసిన శాస్త్ర పరిశోధనలు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఈ డాక్టరేట్ ను పొందారు. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి చేతుల మీదగా మంగమ్మ ఈ డాక్టర్ పట్టాను అందుకున్నారు. సందర్భంగా ఆమె రీసెర్చ్ గైడ్ ఆచార్య బసవయ్య తో పాటు విభాగ ఆచార్యులు పరిశోధకులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# నవంబర్‌లో లిక్విడ్ క్రిస్టల్స్‌పై జాతీయ సదస్సు



**పోస్టర్ ను ఆవిష్కరణ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**

**వివిధ రాష్ట్రాల నుంచి హాజరుకానున్న నిపుణులు**

**ఏయూన్యూస్, జూలై:** లిక్విడ్ క్రిస్టల్స్ (ఎన్‌సీఎల్‌సీ-2023) అంశంపై 30వ జాతీయ సదస్సుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదిక కానుంది. ఏయూ ఫిజిక్స్ విభాగం, ఇండియన్ లిక్విడ్ క్రిస్టల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 02 నుంచి 04వ తేదీ వరకు ఈ జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాద్రెడ్డి ఆవిష్కరించారు. వీసీ కార్యాలయంలో ఇటీవల ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ లిక్విడ్ క్రిస్టల్స్ జాతీయ కాన్ఫరెన్స్ కు ఏయూ వేదిక కావడం అభినందనీయమన్నారు. మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా లిక్విడ్ క్రిస్టల్స్ పాత్ర పెరుగుతోందన్నారు. ఈ శాస్త్ర సాంకేతికతలో సరికొత్త ఆవిష్కరణలకు, ఆలోచనలకు ఈ జాతీయ సదస్సు వేదిక కావాలని ఆకాంక్షించారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్స్ కళాశాల పరిధిలోని ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ జాతీయ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు మూడు రోజులు పాటు ఈ సదస్సులో మేధో పరమైన అంశాలపై చర్చ జరుగు తుందన్నారు. ప్రస్తుత శాస్త్ర సాంకేతికత, పారిశ్రామిక అభివృద్ధిలో లిక్విడ్ క్రిస్టల్స్ విశిష్టత అవసరాన్ని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నిపుణులు వివరిస్తారన్నారు. దేశంలోనే అనేక రాష్ట్రాల నుంచి జాతీయ సదస్సుకు హాజరుకానున్నట్లు తెలిపారు. సదస్సు నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య సమత, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ తో పాటు పలువురు ఫిజిక్స్ విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధిపై అవగాహన



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వ విద్యాలయం యూనివర్శిటీ పార్టిసిపేటింగ్ ఇనిస్టిట్యూట్ సోషల్ వర్క్ విభాగంలో 'గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి' అనే అంశంపై ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పావని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహణగురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థికి సామాజిక కార్యక్రమాలుపై అవగాహన ఉండాలన్నారు. వర్షపు నీరు ఆదా, ప్లాంటేషన్ కార్యక్రమాలు, ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధానం, ఆరోగ్య సూత్రాలు, యోగా వంటి తదితర సామాజిక కార్యక్రమాలుపై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో సోషల్ వర్క్ విభాగాధిపతి విభాగాధిపతి. డాక్టర్ ఎస్. హరినాద్ మాట్లా డుతూప్రస్తుత వర్షాలు వస్తున్న నేపథ్యంలో వివిధ వ్యాధులపై ప్రజల కు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థు లు పార్టీ సీ పీటింగ్ ఇన్‌స్టిట్యూట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ విద్యార్థుల రక్తదానం శిబియం



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు రక్తదానం చేశారు. జూలై 26న కార్గిల్ విజయ దివన్ని పురస్కరించుకుని ఏయూ డిస్పెన్సరీలో పలువురు విద్యార్థులు స్వచ్ఛం 27న తిరుప్పావడ దంగా రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని లైఫ్ ఎ. కుంకుమార్చన, షేర్ రక్తనిధి కేంద్రానికి అందజేశారు. ఈ కార్య క్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐఏఎస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, డాక్టర్ ఎ.కె.ఎం.పవార్, నాలని కోరారు. డాక్టర్ కె.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ కళలు విశిష్టమైనవి

## రెక్టార్ ఆచార్య కె.సమత












**ఏయూ న్యూస్, జూలై :** భారతీయ సాంప్రదాయ కళలు ఎంతో విశిష్టమైనవని ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. మంగళవారం ఉదయం కామర్స్ మేనేజ్మెంట్ విభాగంలో నిర్వహించిన ప్రవాస భారతీయురాలు కుమారి చెల్లపిల్ల శ్రావణి శాస్త్రీయ నృత్య ప్రదర్శన అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య కె. సమత మాట్లాడుతూ కళలపై ఉన్న మక్కువతో విదేశాల్లో ఉన్నప్పటికీ ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి భారతీయ సంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని అభ్యసించి, ప్రదర్శించడం గర్వకారణమన్నారు. బాల్యం నుంచి చిన్నారుల్లో ఉన్న ఆసక్తులను గుర్తించి వారిని తదనగుణంగా తీర్చిదిద్దడం తల్లిదండ్రుల బాధ్యతగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా నృత్య కళాకారిణి శ్రావణిని,ఆమె తల్లిదండ్రులను అభినందించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణ మోహన్ మాట్లాడుతూ వ్యక్తి సమగ్ర అభివృద్ధికి, వికాసానికి కళలు. దోహదపడతాయని అన్నారు. ఎంతో ఏకాగ్రత కలిగి ఉంటేనే ఇటువంటి సంప్రదాయ కళలను అభ్యసించడం సాధ్యపడుతుందని చెప్పారు. విభాగ విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ ను అభినందించారు. ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహారావు మాట్లాడుతూ భారతీయ కళల ప్రాభవాన్ని ప్రత్యేకతను చాటి చెప్పే విధంగా శ్రావణి నృత్య ప్రదర్శన జరిగిందని అన్నారు. విదేశాల్లో స్థిరపడినప్పటికీ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు వారసులుగా ఇటువంటి వారు నిలవడం, యువత సాంప్రదాయ కళల వైపు ఆసక్తి చూపడం ఎంతో అభిలషనీయమని అన్నారు. కార్యక్రమంలో సంగీత నృత్య విభాగాధిపతి ఆచార్య ఏ. అనురాధ, ఆచార్య సరస్వతి. విద్యార్థి, విభాగ ఆచార్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# చల్లపల్లి శ్రావణి నృత్య ప్రదర్శన



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయం (విశాఖపట్నం) : ఆంధ్ర విశవిద్యాలయం కామర్స్ మేనేజ్మెంట్ విభాగం సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం ప్రవాస భారతీయురాలు చల్లపల్లి కావణి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు తెలిపారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో కార్యక్రమం వివరాలను తెలియజేశారు. అమెరికాలో స్థిరపడిన చల్లపల్లి కావణి చిన్నతనం నుంచి కళలపై ఆసక్తితో కూచిపూడి నృత్యాన్ని అభ్యసించారని ప్రిన్సిపాల్ తెలిపాడు. ప్రాచీన భారతీయ కళలకు పునరజీవింప చేసే విధంగా ప్రోత్సాహం అందించడం జరుగుతుందని అన్నారు. మంగళవారం ఉదయం సుమారు రెండు గంటల పాటు కావణి నృత్య ప్రదర్శన విభాగంలో ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు నృత్య కళాకారిని చల్లపల్లి కావణి మాట్లాడుతూ తాను హైదరాబాదులో ఓనమాలు నేర్చుకున్నానని, తర్వాత అమెరికాలో కూడా దీనిని కొనసాగించడం జరిగిందని తెలిపారు. ప్రతిష్టాత్యమైన ఏయూలో నృత్య ప్రదర్శన ఇవ్వడం గర్వకారణంగా ఉందని చెప్పారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి గణేశ పంచరత్నం, కామాక్షి స్తుతి, బ్రహ్మ కడిగిన పాదం, శివతాండవ స్తోత్రం, జాళవి ప్రదర్శిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో ఆచార్య జిల్లా రామృష్ణ ఆచార్య సి.ఎస్. రావు, విజయవీడి, రాజ శ్రీ తదితరులు పాల్గొన్నాడు.





Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422